# పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానము

## (యోహాను 15)

*"తండ్రియొద్దనుండి మీయొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రియొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్నుగూర్చి సాక్ష్యమిచ్చును. మీరు మొదటనుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు" (26, 27 వచనాలు).*

మేడగది సంభాషణలో, వారు లోకము చేత ద్వేషింపబడుదురని ఆయన తన అపొస్తలులకు చెప్పియుండెను (15:18–25) ఆయన హెచ్చరిక దేశబహిష్కారము లేదా విమర్శకంటె అధికమైన లోతుగా వెళ్ళింది. ఈ ద్వేషము అదేవిధముగా హింసను మరియు వ్యతిరేకతను ఆయన పొందినట్లుంటుంది అని చెప్పాడు. వారిని లోకము అలక్ష్యము చేస్తుంది, తిరస్కరిస్తుంది, మరియు కఠినముగా వ్యతిరేకిస్తుంది – వారిని మరణమువరకు తీసుకెళ్తుంది. ఆయన మాటలు నిస్సందేహముగా వారికి ఏమి సంభవింపబోతుందో దానికి సంబంధించిన భయమును కలిపి తీవ్రము చేశాయి. కొంత వరకు ఆయన వారిని వదలివెళ్ళుచున్నాడనే బయల్పాటును వారు గ్రహించియుండిరి, సత్యము వారిని లోతైన నిరుత్సాహంలోనికి దింపింది. ఎలాగైనా, ఈ అదనపు విరుద్ధముగా వచ్చు ద్వేషపు వాస్తవము, అనిశ్చయమైన ఇంతకుముందు అమితముగా ప్రయాసపెట్టిన దానిపై మరొక పొర వారి మీద పడెను మరియు వారి హృదయములను దిగ్భ్రాంతికి గురిచేశాయి. వారు ఇంకా ఏవిధమైన చెడ్డ వార్తలను సహించగలరా?

ప్రోత్సహించే మాట అపొస్తలులకు అత్యవసరమని తెలుసుకున్నవాడై, వారిని హెచ్చరించుటనుండి మంచి మాటవైపు వారి మనస్సులను యేసు త్రిప్పాడు. ఈ సందర్భంలో, ఆశ్చర్యమైన, తిరిగి అభయమిచ్చు వాగ్దానము ఏమనగా నిజముగా వారిని ఆయన విడిచిపెట్టుట లేదు కాని ఆదరణకర్తను పంపించుచున్నాడని వారికి వాగ్దానము చేశాడు. మీ మూలముగా, ఈలాగు చెప్పుచున్నాడు, "నేను మీకు చెప్పిన దానిని బట్టి మీరు దుఃఖముతో మునిగిపోయారని నాకు తెలుసు. ఏదిఏమైనప్పటికి, నేను మీకు ఆదరణకర్తను అనుగ్రహిస్తాను. ప్రత్యేకమైన సహాయమును మీరు కల్గియుంటారు. మీకొరకు పరిశుద్ధాత్మను నేను పంపుచున్నాను."

అపొస్తలులతో పరిశుద్ధాత్మను గురించిన విషయమును ఇంతకుమునుపు సంభాషణలో యేసు వారితో ముచ్చటించాడు. (చూడుము యోహాను 14:16, 26.) ప్రభువు వారికి పరిశుద్ధాత్మను గూర్చిన భావనను పరిచయం చేశాడు మరియు ప్రాథమికమైన సత్యమును వారికి తెలియజేసియున్నాడు (లేదా) రెంటిని ఆయన మార్గమును గురించి వారు వినవలసిన ముఖ్యమైన విషయములను చర్చించాడు.

యోహాను 15:26, 27లో ఇవ్వబడిన అభయపు మాటలలో, యేసు – దీర్ఘముగా కాకుండ, ఒక వాక్యపు వర్ణనలో అపొస్తలులకు పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడో చిత్రీకరించాడు.

నిస్సందేహముగా, ఆయన వర్ణన వారికి అత్యంత ప్రోత్సాహపరిచేదిగా ఉండెను! మనము సరిగా ఆ మాటలు పలికిన సందర్భమును తలంచితే, మనకు కూడా అవి చాలా ప్రోత్సాహముగా ఉంటాయి.

### ఆదరణ కర్త

పరిశుద్ధాత్మను యేసు "ఆదరణకర్తగా" వర్ణించాడు ("Comforter"; KJV; ASV; "Counselor"; NIV). అపొస్తలులకు సహాయము అవసరమైయుంటుంది మరియు పరిశుద్ధాత్మ అద్భుతమైన సాధనమైన సహాయకుడైయుండెను. యేసు ఉపయోగించిన పదము *paraklētos,* అది ఎన్నో లక్షణములుగల విశాలమైన పదము. యేసు 1 యోహాను 2:1లో ఇదే పదమును ఉపయోగించాడు, కాని ఆ సందర్భంలో తర్జుమాలు ఎక్కువగా ఒకనిపక్షముగా వాదించు "వకీలు" అని తర్జుమా చేస్తాయి. ఆ పదము ఒకే నిర్వచనము "ఆదరణ" అర్థమును సహితము పరిమితి చేయబడినది; అందువలన KJV మరియు ASVలో సాధారణముగా ఆలోచన సంకుచితముగా ఉంది.

పరిశుద్ధాత్మ అపొస్తలులకు వివిధ సామర్థ్యములను ఏర్పరచుతాడు. వారిచేత చేయించాలని ప్రభువు కోరేపని భావగర్భితమైన పనియై యుండెను. దానిని వారికి అవసరమైన అధికారమును ఇవ్వకుండ వారిని చేయమని ఆయన అడుగలేదు. గొప్ప శక్తి, గొప్పవరము, వారికి అవసరమైనది పరిశుద్ధాత్మ వారిలో నివసించుటయే.

### పంపబడినవాడు

ఇంకను, వారికొరకు పరిశుద్ధాత్మను ఆయన తానే పంపుతానని యేసు చెప్పాడు. ఆయన యిలా చెప్పాడు, "... తండ్రియొద్దనుండి మీయొద్దకు నేను ఆయనను పంపుదును." కాని మరొక అర్థంలో యేసు వాగ్దానములో గట్టిగా చెప్పడం, యేసు పంపువానిగా గుర్తింపబడుచున్నది. ఏదిఏమైనప్పటికి, యోహాను 14:16 స్పష్టముగా సూచించునది ఏమనగా యేసు ప్రార్థనకు జవాబుగా తండ్రి పరిశుద్ధాత్మను పంపుతాడు. యోహాను 14:26లో పరిశుద్ధాత్మను ఆదరణ కర్త ఆయనను తండ్రి నామమున పంపుతాడు అని యేసు సూచించాడు. "నా" అనునది ఒత్తిపలుకబడినది. తండ్రి మరియు కుమారుడు ఇద్దరు ఈ గొప్ప దీవెనకరమైన ఆదరణను ఇవ్వడంలో పాలుపొందవలసియుండెను. పరిశుద్ధాత్మను తండ్రి యేసు ప్రార్థన విన్నపం మీద యేసు నామంలో పంపుతాడు. పరిశుద్ధాత్మను పంపుటలో వివిధ మార్గాలను యేసు వారికి వాగ్దానము చేసినది యేసు తండ్రితో ఏకమైయున్నాడని ఉదహరిస్తుంది మరియు యేసు తండ్రికి కలిగిన దైవత్వపు సమానపు అంతస్థును కల్గియున్నాడని మనకు గుర్తు చేస్తుంది.

పరిశుద్ధాత్మ దైవత్వములో మూడవ వ్యక్తియైయున్నాడని అప్పుడు మనము చూస్తాము. ఆయన, దేవుని ఆత్మగా వచ్చి అపొస్తలులతో నివాసము చేయవలసియుండెను. వారి సమస్త ఆత్మీయ అవసరతలను తీర్చవలసియుండెను. ఈ అపొస్తలులలో రాజ్యపు/సంఘపు పునాది భాగముగా ఉంచబడవలసి యుండెను. ఈ పునాది యేసును మూలరాతిగా ఉంచి అపొస్తలులు మరియు ప్రవక్తలు పునాదిగా ఉంచబడవలసియుండెను. (చూడుము ఎఫెసీయులకు 4:11, 12.) స్పష్టముగా, వారు చేయవలసిన పనిని నెరవేర్చుటకు దైవికమైన మార్గదర్శకము కావలసియుండెను. యేసు వారికి *Paraklētos*ను వారితో నిలిచియుండుటకు, వారిని

బలపరచుటకు, పోషించుటకు, వారికి సమస్తమును అనుగ్రహించుటకు (పరిశుద్ధాత్మను) వారు పనిచేయునట్లు వారిని బలపరచటానికి పంపిస్తాడని చెప్పిన వాగ్దానం వారికి ఎంతటి అదరణను కలిగిస్తుంది. ఎక్కడకి దేవుడు నడిపిస్తాడో, ఎల్లప్పుడు ఆయన యిస్తాడని జ్ఞాపకం చేసుకొందాం.

## సత్య స్వరూపియైన ఆత్మ

పరిశుద్ధాత్మను యేసు "సత్యస్వరూపియైన ఆత్మ" అని పిలిచాడు. ఈ అద్వితీయ పేరు పరిశుద్ధాత్మ యొక్క ప్రాథమికమైన పనిని చూపుతుంది. సత్యస్వరూపియైన ఆత్మగా, లోకమును విడిపించుట, పనిద్వారా సత్యమును స్థిరపరచి లోకమును స్థిరపరచుటయై యుండెను. వారు యేసు ద్వారా ఏమి విన్నారో దానిని జ్ఞాపకము చేయుట; ఆయన సమస్త నూతన సత్యమును అపొస్తలుల మనస్సుకు తెచ్చుట ద్వారా సంఘము మరియు లోకము వినవలసియుండెను (14:26). ఆయనొక్కసారిగా దైవ జ్ఞప్తిచేయువాడు మరియు తెలియజేయువాడై యుంటాడు. ఏమి బయల్పరచబడి యుండెను దానిని తెచ్చువాడైయుండెను మరియు వెనువెంటనే బయల్పరచబోవుదానిని వివాహ బంధము కలుగజేయువాడు.

యేసు వెళ్ళిన తరువాత, సత్యమును గ్రహించుట లోకము యొక్క ఉన్నతమైన అవసరమైయుండెను. ఆయన యొక్క ఉన్నతమైన అవసరము మూడు భాగములుగా మనము గుర్తించగలము: (1) లోకమునకు సత్యమును *తెలియజేయవలసియుండెను*, (2) సత్యము లోకమును *స్థిరపరచవలసియుండెను*, మరియు (3) సత్యము లోకమునకు అందుబాటులో *ఉండవలసియుండెను.* ఈ మూడు ఆక్షేపణలను పరిశుద్ధాత్మ విన్నవించవలసియుండెను. ఆయన సత్యమును తెస్తాడు, గొప్పవైన పనుల ద్వారా సత్యమును నిరూపిస్తాడు, మరియు అంతిమముగా శాశ్వతముగా ఉపయోగించే రూపంలో లోకమునకు అందిస్తాడు.

## బలపరచువాడు

"పరిశుద్ధాత్మ సాక్ష్యమిచ్చు విధానం ద్వారా సత్యమును తెలియజేస్తాడు" అని యేసు సారమును వివరించాడు. పరిశుద్ధాత్మ యొక్క ప్రధానమైన సాక్ష్యము యేసు యొక్క సందేశము మరియు ఆయన యొక్క పనులు నిర్వహించుటయే. పరిశుద్ధాత్మ తనను తాను హెచ్చించుకొనుట కంటే, యేసు ఎవరో మరియు ఆయన ఏమి చేశాడో దానిని మాత్రమే సాక్ష్యమివ్వాలి. "నన్ను గూర్చి సాక్ష్యమిస్తాడు" అని యేసు చెప్పాడు. దేవుని మనస్సులోని సందేశము ఒక పదంలో సంగ్రహించబడింది: "యేసు" యోహాను యిలా వ్రాశాడు, "ఆత్మ సత్యము గనుక సాక్ష్యమిచ్చువాడు ఆత్మయే" (1 యోహాను 5:6బి). పాత నిబంధన, పరిశుద్ధాత్మ ద్వారా, యేసు రాకను ముందుగా తెలిపియున్నది. క్రొత్త నిబంధనలో యేసు వచ్చాడని తెలుపుట మాత్రమేకాదు, ఆయన రాకడ భావము మరియు ఆయన మరలా వస్తాడని పరిశుద్ధాత్మ తెలియచేశాడు.

## సమర్థత నిచ్చువాడు

వీటి అంతటితోపాటు, అపొస్తలులు లోకమునకు సాక్ష్యమిచ్చుటకు పరిశుద్ధాత్మ సమర్థత లేదా అధికారమును ఇస్తాడని యేసు చెప్పాడు. ఆయన యిలా చెప్పాడు, "...

ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును. మీరు మొదటనుండి నాయొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు" (యోహాను 15:26, 27). లోకము ఒక అధికమైన అవసరతను కల్గియున్నది: అపొస్తలులు యేసుతో నడచినప్పుడు వారు ఏమి చూశారో దానిని చూచుట, ఈ ప్రకటన పూర్తి కావలసియుండెను. అది అపొస్తలులకు తెలియబడవలసియుండెను మరియు ఇతర సాక్ష్యులకు ధృవీకరించబడిన రూపంలో ఉండి ఎవరైనా విశ్వసించుటకు విశ్వసనీయముగా ఉండగలగాలి. సకాలంలో, లోకమునకు సందేశమును బయలుపరచుట మాత్రమేగాక, ఆ సందేశమును పరిశుద్ధాత్మ దృఢపరచెను – రూఢిచేసి మరియు పూర్తిగా ప్రామాణికము చేయవలసియుండెను. ఆయన వారిలో నివసించుట ద్వారా మరియు అపొస్తలులతో పనిచేయుట ద్వారా దీనినంతటిని నెరవేరుస్తాడు.

## ముగింపు

యేసు పరిశుద్ధాత్మకు వినియోగించిన పేర్లను ఆలోచించుచున్నప్పుడు, అవి మనకు ఎలా అన్వయింపబడతాయో ఆలోచించుదాము. ఆయన సహాయకుడు, అపొస్తలులు సంఘపు పునాదిని వేసినప్పుడు ఆయన వారికి సహాయము చేశాడు. యేసు ఉనికిని భర్తీ చేయుటకు పంపబడిన పరిశుద్ధాత్మయైయున్నాడు మరియు లోకములో యేసు పరిచర్యను ముందుకు కొనసాగించాడు. ఆయన సత్యస్వరూపియైన ఆత్మ, సత్యమును సంపూర్ణముగా తెచ్చినవాడు మరియు సత్యమును యేసు యొక్క చివరి వీలునామా మరియు యేసు యొక్క క్రొత్త నిబంధన రూపంలో తుదముట్టించినవాడు. పూర్తి చేయబడిన క్రొత్త నిబంధనలో మనము దానిని కలిగియున్నాము. ఆయన సాక్ష్యమిచ్చువాడు, యేసును గూర్చిన సత్యమును మనకు అందించినవాడు. ఆయన బలపరచువాడు, అపొస్తలులు ఏమి చేయాలో వారు చేయుటకు అధికారమిచ్చినవాడు పరిశుద్ధాత్ముడు.

పంపబడిన ఆదరణకర్త అపొస్తలుల ద్వారా పనిచేయుచుండెను మరియు వాక్యమును వారి ద్వారా రికార్డుచేయించినవాడు. సత్యముద్వారా మనతోపనిని కొనసాగించువాడు, సత్యమును మనలో స్థిరపరచు సహాయకుడు, యేసు సత్యము ద్వారా సాక్ష్యమిచ్చువాడు, మరియు సత్యముద్వారా యేసును అనుసరించుటకు సమర్థత నిచ్చువాడు. యేసు నామములో పరిశుద్ధాత్మను పంపినందుకు కృతజ్ఞతలు చెల్లించుదాము! యేసు సిలువవేయబడక ముందు గురువారం ఎంతో ప్రోత్సాహమునిచ్చు పరిశుద్ధాత్మ వాగ్దానము అపొస్తలులకు చేయబడినది – మరియు మనం ఆయన అడుగుజాడలలో నడచుటకు ఆ వాగ్దానము ఈ రోజున ఎంతో ప్రోత్సాహమునిచ్చుచున్నది!

*"ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి, ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి. అంతట అందరు విభ్రాంతినొంది ఆశ్చర్యపడి – ఇదిగో మాటలాడుచున్న వీరందరు గలిలయులు కారా? మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపు భాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే; ఇదేమి?" (అపొస్తలుల కార్యములు 2:6–8).*

*"సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా **ఆత్మ**యు, నీళ్లును, రక్తమును. ఈ ముగ్గురు ఏకీభవించియున్నారు. మనము మనుష్యుల సాక్ష్యము అంగీకరించుచున్నాముగదా! దేవుని సాక్ష్యము మరి బలమైనది. దేవుని సాక్ష్యము ఆయన తన కుమారుని గూర్చి యిచ్చినదే" (1 యోహాను 5:7–9).*